ప్రజాశక్తి

ఆదివారం 16 ఫిబ్రవరి 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

'స్వచ్ఛ' గ్రామాలే లక్ష్యం

- 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' మహోన్నత కార్యక్రమం
- మంత్రి స్వామి

ప్రజాశక్తి-కొండపి

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర మహోన్నత కార్యక్రమమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి అన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్నీ స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి నెలలో మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శనివారం కొండపి మండలంలోని జాల్లపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి మంత్రి స్వామి పాల్గొన్నారు. ముందుగా స్థానికులు, విద్యార్థులతో కలిసి నిర్వహించిన అవగాహన ర్యాలీలో వారు పాల్గొన్నారు. అనంతరం ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి స్వామి మాట్లాడుతూ జిల్లాలో కూడా సుమారు 15 వేల ఇంకుడు గుంతలను నిర్మించాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. కలెక్టర్ తమీమ్అన్సారియా మాట్లాడుతూ ▶ 3లో



ఇంకుడు గుంతలను పరిశీలిస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా

కందుకూరును 'ప్రకాశం'లో కలుపుతాం..

- కందుకూరులో జరిగిన బహిరంగసభలో సిఎం చంద్రబాబు
- ఎమ్మెల్యే ఇంటూరి అభ్యర్థనకు ముఖ్యమంత్రి సమాధానం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

కందుకూరులో శనివారం జరిగిన సిఎం చంద్రబాబు సభలో జిల్లాల పునర్విభజన విషయం చర్చకు వచ్చింది. సర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి శనివారంనాడు కందుకూరుకు సిఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఆయన గుర్తు చేశారు. దీనికి సిఎం చంద్రబాబు ఆచీతూచీ సమాధానం చెప్పారు. జిల్లాలకు సంబంధించి అనేక డిమాండ్లు వచ్చాయని, వాటిపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. కందుకూరును ప్రకాశం జిల్లాలో కలుపుతామని ప్రకటించారు. ఇప్పటికిప్పుడు తేలే విషయంగా సిఎం సమాధానంలో కనిపించలేదు. ఎన్నికలకు ముందు జరిగిన తెలుగుదేశం పార్టీ సభల్లోనూ, లోకేష్ పాదయాత్రలోనూ కందుకూరును ప్రకాశంలో కలుపుతామని హామీ ఇచ్చారు. ఎన్నికల సభల్లోనూ ఇదే చెప్పారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు జరిగితే కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలను స్థానిక నేతలు కోరినట్లుగా ప్రకాశం జిల్లాలో కలుపుతామని చంద్రబాబు స్పష్టంగా అప్పట్లో హామీలిచ్చారు. పశ్చిమాన జరిగిన సభల్లో ఇదే ప్రధాన ఎజెండాగా కూడా చెప్పకొచ్చారు. దీంతో అధికారం మారితే మార్కాపురం జిల్లా ఏర్పాటుతో పాటు అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు ఎప్పటిలాగే ప్రకాశంలో కలుస్తాయని అక్కడి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. కారణాలేమైనా కూటమి ప్రభుత్వం జిల్లాల విభజనను పక్కనబెట్టింది. ఇక్కడ జనంలో డిమాండ్ ▶ 2లో



కందుకూరు సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబునాయుడు

ఎమ్మెల్సీగా లక్ష్మణరావును గెలిపించాలి

అమర్తలూరులో ప్రజాసంఘాల ప్రచారం

ప్రజాశక్తి-అమర్తలూరు

నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజల సమస్యలపై శాసనమండలిలో గళం వినిపించడానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్, విద్యార్థులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, రైతు సంఘాలు మద్దతు ఇచ్చిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్.లక్ష్మణరావును గెలిపించాలి కోరుతూ అమర్తలూరు మండలంలో ప్రజాసంఘాల నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. సిఐటియు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, పి.మనోజ్‌కుమార్ మాట్లా డుతూ ఈ నెల 27న జరగనున్న కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కేఎస్. లక్ష్మణరావును గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఇప్పుడున్న నూతన ఆర్థిక విధానాల నేపథ్యంలో ప్రభుత్వ వ్యవస్థలు బాగుండాలంటే పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు గెలుపు తప్పనిసరి అని పేర్కొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ప్రజాసంఘాల నేతలు

తీర ప్రాంతంలో భూములను ఆక్రమిస్తున్నారు..

- భూ అక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి
- ఆందోళన వ్యక్తం చేస్తున్న మత్స్యకారులు
- జనసేన, ప్రజాసంఘాల సంఘీభావం



ఆందోళన చేస్తున్న మత్స్యకారులు, నాయకులు

ప్రజాశక్తి-బాపట్ల

ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి మత్స్యకారుల జీవన ప్రమాణాలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న భూఅక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని బాపట్ల ప్రాంత మత్స్యకారులు కోరుతున్నారు. తీర ప్రాంతంలోని భూములను అన్యాయంగా ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. బాపట్ల మండలం, రామచంద్రాపురం సముద్రతీర ప్రాంతంలో కొందరు వ్యక్తులు భూములు ఆక్రమించి నిర్మాణాలు చేసేందుకు సిద్ధమవుతున్నారని అక్కడి మత్స్యకారులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి జరుగుతున్న ఈ వ్యవహారంపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు ఉల్లంఘిస్తూ తమ జీవనాన్ని దెబ్బతీస్తున్నారని తీర ప్రాంతంలోని రామచంద్రాపురం, పట్టపుపాలెం, పాండురంగాపురం గ్రామాలకు చెందిన వందలాదిమంది మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. రామచంద్రపురం తీర ప్రాంతం నుండి నిత్యం సముద్రపు వేట కొనసాగిస్తున్న ఇక్కడి మత్స్యకారులు సముద్ర సంపదే జీవనాధారంగా తరాల తరబడి మత్స్యకార కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన ప్రాంతం వరకు మత్స్యకారులు జీవనం కొనసాగించేలా కొన్ని నిబంధనలు అమలులో ఉన్నాయి. అయితే వాటిని అతిక్రమించి ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఇటీవల జిల్లా కలెక్టర్‌కు అర్జీ ద్వారా విన్నవించుకున్నారు. ఇక్కడ సమస్యను బాపట్ల ఆర్డీవో వచ్చి పరిశీలిస్తారని కలెక్టర్ చెప్పినట్లు ఇక్కడి మత్స్యకారులు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు సైతం మా మొర ఆలకించడం లేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ విషయమై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు స్వయంగా విన్నవించడం జరిగిందని జనసేన నాయకులు తెలిపారు. మత్స్యకారులకు అన్యాయం జరిగితే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అంటరాని కుల నిర్మూలన నాయకులు జి.చార్వాక, జనసేన నాయకులు జుడుగు మాధురి, కత్తి నాగలక్ష్మి, ఏసుబాబు, మేకల ప్రసాద్ హెచ్చరించారు.

బాలోత్సవానికి సర్వం సిద్ధం

- 100 పాఠశాలల నుంచి 4 వేల మంది విద్యార్థులు పాల్గొనే అవకాశం
- 8 వేదికలు, పలు స్టాల్స్ ఏర్పాటు..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

గత ఏడాది నుంచి 'ప్రకాశం బాలోత్సవం' పేరున ఒంగోలులో నిర్వహిస్తున్న బాలోత్సవం కార్యక్రమానికి పివిఆర్ గ్రౌండ్స్ ముస్తాబయింది. రెండు రోజుల పాటు నిర్వహించే బాలోత్సవ కార్యక్రమాలు ఒక రోజుకు (ఆదివారం) కుదిస్తూ నిర్వాహకులు ఏర్పాట్లు గావించారు. అయితే శనివారం రాత్రి వివిధ పాఠశాలలకు విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. వందకు పైగా వివిధ పాఠశాలల నుంచి 4000 మంది విద్యార్థులు ▶ 2లో



▶ 2లో

బాలోత్సవం సందర్భంగా శనివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థుల నృత్యం

బాలోత్సవానికి సర్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

ఈ బాలోత్సవంలో పాల్గొంటారు. బాలోత్సవంలో 38 అకాడమిక్ అంశాలు, 17 సాంస్కృతిక కార్యకలాపాలు నిర్వహిస్తారు. వీటి కోసం 8 వేదికలు, రెండు ప్రాంగణాలు సిద్ధం చేశారు. కార్యక్రమాలను ఎటువంటి అంతరాయం లేకుండా నిర్వహించేందుకు 13 కమిటీలు ఏర్పాటయ్యాయి. 300 మంది ఉపాధ్యాయులు, కార్యక్రమాలను పర్యవేక్షించనున్నారు. వందమంది ఎన్‌సిసి కార్యకర్తలు, మరో వంద మంది ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు, మహిళా వాలంటీర్లు బాలలకు అవసరమైన సేవలు అందించనున్నారు. మొత్తంగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కమిటీ ఏర్పడింది. అధ్యక్ష కార్యదర్శులుగా బండారు లక్ష్మీనారాయణ, యు రామరాజు, ప్రధాన కార్యదర్శిగా కె సుబ్రహ్మణ్యం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డి వీరాంజనేయులు, ట్రెజరర్‌గా ఎస్ రవి, కార్యదర్శులుగా ఎస్‌కె అబ్దుల్‌హై, వి బాలకోటయ్య, ఉపాధ్యక్షులుగా దామా శ్రీనివాసరావు, సిహెచ్ వినోద్, సిహెచ్ జయప్రకాష్‌లతో కమిటీ ఎన్నికైంది.

బాలోత్సవం అంటే బాలల పండుగ..

తెలుగు పిల్లల కోసం నిర్వహించే వార్షిక సాంస్కృతిక ఉత్సవం. పెయింటింగ్, వక్తృత్వం, నాటకం వంటి వివిధ అంశాలలో పోటీలు ఉంటాయి. పిల్లల్లో దాగున్న ప్రతిభ, సృజన, నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈ ఉత్సవంలో శాస్త్రీయ, ప్రజా సంగీత నత్యాలు, ఫ్యాన్సీ డ్రెస్ వంటివి ఉంటాయి. బాలల భవితను తీర్చిదిద్దే ఈ ఉత్సవాలను జయప్రదం చేసేందుకు వివిధ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

కందుకూరును 'ప్రకాశం'లో కలుపుతాం..

(మొదటిపేజీ తరువాయి)

మాత్రం తగ్గలేదు. జిల్లాల మార్పుల కోసం నేతలు కూడా ఎదురుచూస్తున్నారు. పాలనా సౌలభ్యం సక్రమంగా లేదు. జిల్లా నేతలు దీనిపై మాట్లాడుకుంటున్నారు. సభల్లోనూ మంత్రులు పదేపదే చెబుతున్నారు. ఎజెండా మాత్రం ముందుకు సాగడం లేదు. మంత్రులు ఇద్దరూ దీనిపై చంద్రబాబు నిర్ణయంగా చెబుతూ వస్తున్నారు. సిఎం చంద్రబాబు కందుకూరుకు రావడంతో దీనిపై అడిగే అవకాశం వచ్చింది. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కూడా దీని కోసం ఎదురుచూస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ అమలు చేయాలనే భావనలో ఉన్నారు. పైగా నెల్లూరు జిల్లాతో వారికి అంతగా సమన్వయం, సౌలభ్యం కనిపించడం లేదు. ఎప్పటికైనా ప్రకాశంలోనే ఉండాలనే కోరిక అక్కడ అన్ని మండలాల్లోనూ ఉంది. సిఎం సభలోనే నేరుగా ఇదే అంశాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. సిఎం చంద్రబాబు సమాధానం చెప్పారు. ఏదేమైనా కూటమి ప్రభుత్వం జిల్లాల విభజనపై గతంలో స్పష్టంగా హామీ ఇచ్చింది. కొత్త జిల్లాల విషయంలోనూ ఎక్కడ ఎలా వ్యవహరించాలో కూడా ఎన్నికలకు ముందే ఆలోచించి హామీలు ఇచ్చినందున వాటిని ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉంది.

ఎస్సీ పాలెంలో నూతన బోరు ఏర్పాటు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలం, నరవ గ్రామ పంచాయతీ ఎస్సీ పాలెంలో సర్పంచ్ బండి శ్రీనివాసులు గతంలో గ్రామ పంచాయితీ నిధుల ద్వారా వేయించిన బోరుకు శనివారం మోటారు బిగించారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు నీటి సమస్య తలెత్తకూడదని ముందుగానే మంచినీటి సరఫరా చేస్తున్న సర్పంచ్ బండి శ్రీనివాసులుకు ఎస్సీ పాలెం వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

U/S 5 of Limitation Act Notice.

మహారాజ శ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No :607/2024.
O.S. No : 34/2021

ఇనకొల్లు వెంకట రామిరెడ్డి వగైరా ... పిటిషనర్స్/ వాదులు

వర్సెస్

ఇనకొల్లు కోటిరెడ్డి వగైరా ... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To,
R8, ఇనకొల్లు వెంకట నరసింహారావు, తండ్రి జయరెడ్డి, మర్రిపూడి గ్రామం, మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటీషనర్లు పిటీషన్ పరిహారము కోరి పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పైకోర్టు వారి ఎదుట తే:25-02-2025దిన ఉదయం గం.10:30 ని.లకు హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 25-02-2025.

ఇట్లు
వద్దమాని శ్రీనివాసశాస్త్రి, B.L,
అడ్వకేట్,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9440109385.

U/O22 RULE 9(2) Of C.P.C. Notice

మహారాజ శ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 608/2024.
O.S.No. 34/2021

ఇనకొల్లు వెంకట రామిరెడ్డి వగైరా ... పిటిషనర్స్/ వాదులు

వర్సెస్

ఇనకొల్లు కోటిరెడ్డి వగైరా ... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To,
R8, ఇనకొల్లు వెంకట నరసింహారావు, తండ్రి జయ రెడ్డి, మర్రిపూడి గ్రామం, మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటీషనర్లు పిటిషన్ పరిహారము కోరి పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట తే: 25-02-2025దినఉదయం గం.10:30 ని.లకు హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 25-02-2025.

ఇట్లు
వద్దమాని శ్రీనివాసశాస్త్రి, B.L,
అడ్వకేట్,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9440109385.

పబ్లిక్ నోటీస్

యావన్మందికి తెలియజేయుట ఏమనగా నా క్లయింట్ (లేటు) మందువ శేషయ్య గారి కుమారుడు శ్రీనివాసరావు యిచ్చిన మేరకు ఈ నోటీసు యివ్వడమైనది.

నా క్లయింట్ తన తండ్రి (లేటు) శేషయ్య, తన తల్లి (లేటు) వెంకట సుబ్బమ్మ మరియు తన సోదరుడు హనుమంతరావు కలిసి వ్రాసుకొన్న తేది 26.03.1997 గల దాక్యుమెంటు నెం.1076/1997 రిజిస్టరు భాగపంపిణీ మూడవప్రతి దాక్యుమెంటు తేది 13.02.2025న తన యింటి వద్ద నుండి బైక్ పై జిల్లా కోర్టుకు వస్తుండగా సెంట్ థెరిస్సా హైస్కూలు కర్నూలు రోడ్డు, ఒంగోలు వద్ద బైక్ నుండి జారి పడిపోయినది. సదరు దాక్యుమెంటు ఎంత వెతికినను కనిపించలేదు. కావున సదరు దాక్యు మెంటు ఎవరికైనా కనిపించిన యెడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

ఇట్లు
మొలకలపల్లి అజయ్ బాబు
అడ్వొకేట్ & EX.G.P.
డోరు నెం.5.1.21, రాజాపానగల్ రోడ్డు,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.
సెల్ నెంబర్ 9866896439.

U/O22 RULE 4 Notice

మహారాజ శ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No.609/2024
O.S.No. 34/2021

ఇనకొల్లు వెంకట రామిరెడ్డి వగైరా ... పిటిషనర్స్/ వాదులు

వర్సెస్

ఇనకొల్లు కోటిరెడ్డి వగైరా ... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To,
R8, ఇనకొల్లు వెంకట నరసింహారావు, తండ్రి జయ రెడ్డి, మర్రిపూడి గ్రామం, మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటీషనర్లు పిటిషన్ పరిహారము కోరి పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట తే: 25-02-2025దినఉదయం గం.10:30 ని.లకు హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 25-02-2025.

ఇట్లు
వద్దమాని శ్రీనివాసశాస్త్రి, B.L,
అడ్వకేట్,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9440109385.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 661/2023

కొంకాల కొండయ్య ..వాది

వర్సెస్

కొంకాల నడిపి ఓబయ్య వగైరాలు .. ప్రతివాదులు

To,
3వ ప్రతివాది చిరునామా
కొంకాల ఓబులేసు అలియాస్ బాబు తండ్రి లేట్ పెద్ద ఓబయ్య, వయస్సు 36 సం.లు, హిందూ, పాటకార, ఆర్మీ, డోర్ నెం 10-43, వర్దనపల్లి గ్రామం, కొమరోలు టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

పై నెంబరు దావాలో వాది మీనుండి దావా పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ:25-02-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 15-02-2025 ఇట్లు
శ్రీ భూపని వెంకటేశ్వర్లరావు,
వాది తరపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO : 475/2024

దేవిరెడ్డి వెంకటేశ్వర్లు .. వాది

వర్సెస్

పోలూరి వీరయ్య అలియాస్ పెద్ద వీరయ్య ...ప్రతివాది

To
ప్రతివాది చిరునామా
పోలూరి వీరయ్య అలియాస్ పెద్ద వీరయ్య తండ్రి శేషయ్య, వయస్సు సుమారు 65 సం.లు,హిందూ, వ్యాపారం, నివాసం నియర్ సూరె వారి బజారు,ముండ్లపాడు గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ వగైరాలపై దావా ప్లయింటు పరిహారం కోరుతూ దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 18-02-2025వ తేదీయున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10.30 నిమిషాలకి నీవు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షముందు దావా విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 15-02-2025 ఇట్లు
శ్రీ బి.డి.గిరి
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్.
వాది తరపు అడ్వకేట్స్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 199/2024

అన్నా టి.రంజిత్ కుమార్ ..వాది

వర్సెస్

మద్దుల సుబ్బారెడ్డి ..ప్రతివాది

To,
ప్రతివాది చిరునామా
మద్దుల సుబ్బారెడ్డి తండ్రి పాపిరెడ్డి, వయస్సు సుమారు 60 సం.లు, హిందూ, డి.ఈ.ఈ. పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్, యర్రగొండపాలెం గ్రామం మరియు మండలం, నేటివ్ ఆఫ్ పూసలపాడు గ్రామము, బి.వి.పేట మండలం, ప్రకాశం జిల్లా, సెల్ : 9440087906.

పై నెంబర్ దావాలోని వాది నీ నుండి దావా ప్రొంసరీ నోటు బాకీ మొత్తము వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీకేమైనా ఆక్షేపణలు వున్న యెడల నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేదీ 18-02-2025న ఉదయం గం. 10:30 ని.లకు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై, నీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం : గిద్దలూరు
తేదీ : 15-02-2025 ఇట్లు
శ్రీ తురగా ఈశ్వర అంజనీ కుమార్
వాదిపరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 763/2023

బ్యాంక్ ఆఫ్ బరోడా (e-విజయ బ్యాంక్) రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, బేస్తవారిపేట బ్రాంచి ..వాది

వర్సెస్

1) మోకా వెంకట లక్ష్మీ నారాయణ
2) చిలకల వెంకట సుబ్బారెడ్డి ...ప్రతివాదులు

To,
1వ ప్రతివాది చిరునామా
మోకా వెంకట లక్ష్మీ నారాయణ తండ్రి కొండయ్య నాయుడు, వయస్సు 52 సం. లు, వ్యవసాయం, నివాసం: 16-5-2, ప్లాట్ నెం. టి 1 అఖిల్ ప్లాజా, శ్రీరామ్ నగర్, రాజమండ్రి టౌన్, ఈస్ట్ గోదావరి జిల్లా.

2వ ప్రతివాది చిరునామా
చిలకల వెంకట సుబ్బారెడ్డి తండ్రి యల్లారెడ్డి, వయస్సు సుమారు 44 సం. లు, వ్యవసాయం, నివాసం: మదనపుల్లల చెరువు మజరా అక్కపల్లె గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు దావాలోని వాది దావా ప్లయింటు పరిహారం రాగోరి మీ పై కోర్టులో దావా ను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై మీఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 28-02-2025వ తేదియున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం.10:30 ని.లకు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై, మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షముందు దావా విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం : గిద్దలూరు
తేదీ : 15-02-2025 ఇట్లు
శ్రీ పురాణం సుబ్రహ్మణ్యం,
శ్రీ తురగా ఈశ్వర అంజనీ కుమార్
వాదిపరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 761/2023

బ్యాంక్ ఆఫ్ బరోడా (e-విజయ బ్యాంక్) రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, బేస్తవారిపేట బ్రాంచి ..వాది

వర్సెస్

1) చిత్తలూరి విజయలక్ష్మీ
2) మద్దుల ఆంజనేయరెడ్డి ..ప్రతివాదులు

To,
1వ ప్రతివాది చిరునామా
చిత్తలూరి విజయలక్ష్మీ భర్త ఆంజనేయులు, హిందూ, వయస్సు సుమారు 40 సం.లు, నివాసం: 6-31, బసినేపల్లె మజరా గంటాపురం గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

2వ ప్రతివాది చిరునామా
మద్దుల ఆంజనేయరెడ్డి తండ్రి పేరు తెలియదు, హిందూ, వయస్సు సుమారు 34 సం.లు, వ్యాపారం, నివాసం: 6-109, బసినేపల్లె మజరా గంటాపురం గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

పై నెంబరు దావాలోని వాది దావా ప్లయింటు పరిహారం రాగోరి మీ పై కోర్టులో దావా ను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై మీఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 21-02-2025వ తేదియున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం.10:30 ని.లకు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై, మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షముందు దావా విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం : గిద్దలూరు
తేదీ : 15-02-2025 ఇట్లు
శ్రీ పురాణం సుబ్రహ్మణ్యం,
శ్రీ తురగా ఈశ్వర అంజనీ కుమార్
వాదిపరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 813/2021
in
O.S. 516/2021

గందూరి వెంకట సుబ్బయ్య ..పిటిషనర్ /వాది

వర్సెస్

అన్నా శివయ్య చనిపోతే ఆయన వారసులు
భార్య 1) అన్నా సుజాత
కుమార్తెలు 2) మోదాల లక్ష్మీ ప్రసన్న
3) శివాపురం మౌనిక
.. రెస్పాండెంట్లు /ప్రతివాదులు

To
2వ రెస్పాండెంటు/2వ ప్రతివాది చిరునామా:
మోదాల లక్ష్మీప్రసన్న భర్త మల్లిఖార్జున, హిందూ, గృహిణి, వయస్సు సుమారు 28 సం.లు, R/o 2వ ఫ్లోర్, ఫ్లాట్ నెం.ఎ-209, సప్తగిరి అపార్ట్‌మెంట్స్, సోరన్ హౌస్, వార్తూర్ విలేజ్ మరియు పోస్ట్, బెంగుళూరు సౌత్ - 560087, కర్నాటక రాష్ట్రం
(Elder daughter of the deceased)
ప్రస్తుత నివాసం : క్రిష్ణంశెట్టిపల్లె గ్రామం మరియు పోస్ట్, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు పిటిషన్‌లోని పిటిషనరు/వాది మీపై Attachment Before Judgement (హోలు జప్తి) కోరుచూ హోలుజప్తి పిటిషన్ ను పై కోర్టు నందు దాఖలు చేసియున్నాడు. సదరు పిటిషన్ పై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 25-02-2025 వ తేది పై కోర్టులో యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం.10:30 ని.లకు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం: గిద్దలూరు
తేదీ: 15-02-2025
ఇట్లు
శ్రీ తురగా ఈశ్వర అంజనీ కుమార్,
పిటిషనరు/వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు.

ప్రజాశక్తి 3
ఆదివారం 16 ఫిబ్రవరి 2025

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - రేపల్లె

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యగంగా జీవించవచ్చునని ఆర్‌డిఒ ఎన్.రామలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కె. సాంబశివరావు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ఉద్యోగులందరూ కలిసి బారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు, ఎంఇఒ రత్న శ్రీధర్, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల : ప్రజలు తమ పరిసరాల పరిశుభ్రతతో పాటు తడిచెత్త – పొడిచెత్త ను వేరుచేసి గ్రామాలు పట్టణాల్లో పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్. విజయమ్మ కోరారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర నోడల్ అధికారి డాక్టర్ లోకేష్, జిల్లా వైద్యాధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈస్ట్ బాపట్ల గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు యూనిఫాం, రక్షణ కిట్లను పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు పంపిణీ చేశారు. . అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద మొక్కలు నాటారు.

పంగులూరు : స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గ్రామాల్లో పారిశుధ్య పనులు



రేపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

నిర్వహించారు. మండలంలోని రామకూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమవంలో డిప్యూటీ సీఈవో, అద్దంకి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ పి. బాలమ్మ, మండల ప్రత్యేక అధికారి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ ఎం. అనంతరాజు. ఎంపీడీవో కె.స్వరూప రాణి, ఇఒఆర్‌డి సుమంత్, ఆర్డబ్ల్యుఎస్ ఎఇ శివయ్య, ఎపిఒ సంతోషం, గ్రామ పంచాయతీ సెక్రటరీ శిరీష, సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రులు పాల్గొన్నారు.

పర్చూరు : ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఒ ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్ల అంజమ్మ, కార్యదర్శి మస్తాన్ రావు, వార్డు మెంబర్ గౌస్ బాషా , మల్ల శ్రీనివాసరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలోని శ్రీశ్రీ విక్రమ అగస్తేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ఆలయ ఇఒ నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని ఆలయాన్ని పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ నాగయ్య, ు పాల్గొన్నారు.

సంతమాగులూరు : మండల పరిధిలోని గురిజేపల్లి గ్రామంలో స్వచ్ఛత దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి దమ్ము వెంకటరమణ శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, అధికారులతో కలిసి గ్రామంలోని వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులుచెరుగూరిగాబ్రియేలు, అధికారులు పాల్గొన్నారు.

అద్దంకి : పరిసరాల పరిశుభ్రతే ధ్యేయంగా ముందుకు సాగాలని అధికారులు పేర్కొన్నారు. అద్దంకి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, పురపాలక సంఘ కార్యాలయం, మెప్మా సంఘాల ఆధ్వర్యంలో సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం , అద్దంకి ఆర్‌టిసి డిపో ఆవరణం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కారయక్రమంలో ప్రిన్సిపల్ లాజరస్ బాబు. లెక్చరర్ రాజకుమార్, శాఖాధిపతులు ప్రభాకర్, శ్రీనివాసులు,ఎఒ విజయకుమా పాల్గొన్నారు.

వేటపాలెం : ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా స్వచ్ఛ ఆంధ్ర సాధ్యమవుతుందని ఎంపిడిఒ మెడబలిమి రాజేష్ బాబు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛతే సేవా కార్యక్రమంగా భాగంగా మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తూ శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అమృతలూరు : మండల పరిధిలోని గోవాడ గ్రామంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బి. మారుతి శేషమాంభ తహశీల్దారు నెహ్రూ బాబు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి, పంచాయతీ కార్యదర్శి మరియు ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మండల పరిధిలోని రాచూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి విజసురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నిజాంపట్నం : పంచాయతీ కార్యాలయం వద్ద స్వర్ణంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. స్కూల్ విద్యార్థులు, సచివాలయం సిబ్బంది తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలు కు తడి చెత్త, పొడి చెత్త పైన అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర పై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి క్రిష్ణ కిషోర్, ఎంపిడిఒ నర్రా నాగలక్ష్మి, ఇఒపిఆర్‌డి రవిశంకర్, హౌసింగ్ డిఒ సుబ్బారావు, ఎఇ , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ కనెక్షన్ ఇవ్వకుండా ఎఇ నిర్లక్ష్యం

ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - వేటపాలెం

దళిత వైద్యుడి వ్యవసాయ భూమికి విద్యుత్తు కనెక్షన్ ఇవ్వకుండా విద్యుత్ ఎఇ భాస్కర్‌కు వివక్ష చూపుతున్నట్లు బలహీన వర్గాల సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి శవనం సామ్యూల్ తెలిపారు. విద్యుత్ ఎఇ నిర్లక్ష్య వైఖరి పట్ల ప్రజాసంఘాల నాయకులు శనివారం మీడియాతో మాట్లాడారు. వేటపాలెం మండలం కొత్తపేట గ్రామం అక్కయ్యపాలెం పంచాయతీ సర్వేనెంబర్ 43–7 లో 1.67 సెంట్ల భూమి చీరాల ప్రాంతానికి చెందిన దళిత వైద్యుడికి ఉందన్నారు. అందులో కొబ్బరి మొక్కలు, మామిడి మొక్కలు వేసినట్లు తెలిపారు. విద్యుత్ మీటరుకు నెల రోజుల క్రితం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసినట్లు తెలిపారు. అయితే విద్యుత్ ఎఇ భాస్కర్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తున్నట్లు తెలిపారు. ఇదేమటని ప్రశ్నిస్తే ఇష్టా రీతిగా మాట్లాడుతూ తన పని తనకు తెలుసని, మీ


మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

పని త్వరగా చేయాల్సిన అవసరం తనకు లేదంటూ దళిత వైద్యుడి పట్ల వివక్ష చూపుతున్నట్లు తెలిపారు. గతంలోనూ ఎఇపై అనేక ఆరోపణలు ఉన్నట్లు ఆరోపించారు.వైద్యుడికే ఇలా పరిస్థితి ఎదురైతే ఇక సామాన్య దళితుల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు.తక్షణమే వ్యవసాయ భూమికి విద్యుత్ సదుపాయం కల్పించాలన్నారు. లేకుంటే వివక్ష చూపి మీటర్ బిగించని కారణంగా అట్రాసిటీ కేసు పెట్టాల్సిన వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్‌టి సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు నల్లబోతుల రాజ్‌కుమార్, గోశాల అశోక్, ఆశీర్వాదం, దొడ్డ బ్రహ్మానందం, ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల ఏర్పాటుకు శ్రీకారం

ప్రజాశక్తి - పంగులూరు

ఉపాధి హామీ సిబ్బంది ఇంకుడు గుంతల నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో 20 ఇంకుడు గుంతల నిర్మాణం పనులను ప్రారంభించినట్లు ఎపిఒ సంతోషం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో


ఇంకుడు గుంత ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

ఇసి మురళి, టెక్నికల్ అసిస్టెంట్ సుధారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ పాల్గొన్నారు.

'స్వచ్ఛ' గ్రామాలే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ఇంకుడుగుంతల ఆవశ్యకతపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత పనుల్లో పారిశుధ్య కార్మికులతో కలిసి మంత్రి, కలెక్టర్ స్వయంగా పాల్గొని స్థానికుల్లో స్ఫూర్తిని నింపారు. ఇంకుడు గుంతల నిర్మాణ ఆవశ్యకతను తెలియజేసేలా ఈ కార్యక్రమంలో నిర్వహించిన నాటక ప్రదర్శన స్థానికులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆర్డిఓ కె లక్ష్మీ ప్రసన్న, డిపిఓ జి వెంకట నాయుడు, డ్వామా పీడీ జోసఫ్ కుమార్, జడ్పీ సిఈఓ బి చిరంజీవి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్‌నాయక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ బాలశంకర్‌రావు, డివిజనల్ పంచాయతీ అధికారి పద్మ, స్థానిక మండల అభివృద్ధి అధికారి రామాంజనేయులు, తహశీల్దార్ మురళి, మాజీ ఏఎంసి చైర్మన్ జి రామయ్యచౌదరి, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



విజేతలను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి పెస్టివల్ వాలీబాల్ పోటీలలో ప్రతిభ విన్నర్స్‌గా నిలిచినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు కళాశాల కరస్పాండెంట్ ఎస్. లక్ష్మణరావు శనివారం తెలిపారు. అమరావతిలోనివిట్ యూనివర్సిటీలో ఇటీవల జాతీయ స్థాయి యూత్ పెస్టివల్ సందర్భంగా వాలీబాల్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో మొత్తం 30 జట్లు పాల్గొన్నట్లు తెలిపారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు అమరావతి ఎస్ఆర్ఎం జట్టుపై ఫైనల్ లో గెలిచి విన్నర్స్‌గా నిలచినట్లు కళాశాల ప్రధాన అధ్యాపకుడు కె. జగదీష్ బాబు తెలిపారు. విన్నర్స్ జట్టులో ఆర్.రమణ, జివిఆర్. తేజా రెడ్డి, కె. ఆంధ్రూస్, జి. మైకేల్, కె. డాని, కె. సాయి కుమార్, ఎం.రెంవంత్ వెంకట మణి కుమార్ ఉన్నట్లు కళాశాల వ్యాయామ అధ్యాపకుడు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. విజేతలను శనివారం సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి.రమణమూర్తి , సి. సుబ్బారావు డైరెక్టర్ (అక్రిడిటేషన్స్) వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



నిత్యావసరాలు అందజేస్తున్న దాత

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి- పర్చూరు : గత 28 సంవత్సరాలు గా అనాథ వృద్ధులు,కష్టాల్లో ఉన్న నిరుపేద వృద్ధులకు సేవలందిస్తున్న త్రిమెన్ అకడమిక్ వారి ఆశ్రయ, వృద్ధాశ్రమాలకు తమవంతు సాయం అందించడం తన ఆదష్టంగా భావిస్తున్నామని దాత సర్దార్ బాషా తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గత 10 సంవత్సరాలుగా పేదలకు సేవకార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ కార్య నిర్వాహకులు సర్దార్ బాషా పర్చూరు, నూతలపాడు గ్రామాలలో సేవలందిస్తున్న ఆశ్రయ, వద్ధాశ్రమాలను శనివారం సందర్శించి రూ.25,000 విలువైన నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు సంస్థ కో ఆర్డినేటర్ సాయి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జెర్సీ పాల సంస్థ సేల్స్ మేనేజర్ అనిల్,ఆశ్రమ నిర్వాహకులు సాయి,శ్రీనివాసరెడ్డి,జయలక్ష్మి పాల్గొన్నారు.

ఫిల్టర్ బెడ్‌ల మరమ్మతులకు నిధులు మంజూరు

ప్రజాశక్తి -యద్దనపూడి

మండల పరిధిలోని అనంతవరం,పోలూరు గ్రామాల రక్షిత మంచినీటి పథకాల ఫిల్టర్ బెడ్‌ల మరమ్మతులు మరియు నిర్వహణకు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కషితో జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ జె. వెంకట మురళి జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతవరం, పోలూరు గ్రామంలో ఆర్‌డబ్ల్యుఎస్ పథకం ఫిల్టర్ బెడ్‌లు అధ్వానంగా మారాయి. దీంతో సురక్షిత మీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఫిల్టర్ బెడ్ మరమ్మతుల కోసం నిధుల మంజూరునకు కృషి చేశారు. ఫిల్టర్ బెడ్‌లో ఇసుక మార్చడం మరియు బెడ్ల మర్మతుల కోసం జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ నిధులను ఆర్డబ్ల్యూఎస్ అధికారుల అంచనాల మేరకు అంచనా రూ.10 లక్షలు, రూ. 8.50 లక్షలు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఆర్డర్ జారీ విడివిడిగా జారీ చేశారు.

ప్రజావాణి వినిపించేది పిడిఎఫ్ ఎమ్మెల్సీలే..

శాసన మండలిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి -బాపట్ల

ఈనెల 27న జరుగనున్న ఉమ్మడి గుంటూరు, కష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ కెఎస్. లక్ష్మణరావు పదవీకాలం ఈ ఏడాది మార్చితో ముగుస్తుంది.ఆయన ఐదోసారి ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలో ఉన్నారు. 2007లో తొలిసారిగా శాసనమండలికి ఎన్నికైన లక్ష్మణరావు 2014 వరకు ఎమ్మెల్సీగా కొనసాగారు. .2015లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్సీగా పోటీ చేసి లక్ష్మణరావు ఓడిపోయారు. తిరిగి 2019లో పిడిఎఫ్ తరపున పోటీ చేసి విజయం సాధించారు. వరుసగా మూడుసార్లు ఎమ్మెల్సీగా గెలుపొందారు. తాజాగా ఐదోసారి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసన మండలిలో ప్రజావాణి వినిపించడంలో ముందుంటున్నారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు కూడా ప్రజాసమస్యల పరిష్కారానికి శాసన మండలిలో కృషి చేశారు. ఈ ఎన్నికలకు సంబంధించి గత ఏడాది సెప్టెంబరు నుంచే ఓటరు జాబితా ప్రక్రియను అధికారులు చేపట్టారు. గత ఏడాది డిసెంబర్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల తుది జాబితాను విడుదల చేశారు. మొత్తం మూడు లక్షల 48 వేల 529 మంది పట్టభద్ర ఓటర్లు ఉన్నారు. ఇందులో అత్యధికంగా గుంటూరు జిల్లా నుంచి ఒక లక్ష 7,613 మంది ఓటర్లు ఉన్నారు. ఏలూరు జిల్లాలో అత్యల్పంగా 16, 077 మంది ఓటర్లు ఉన్నారు. బాపట్ల జిల్లాలో 24,447 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పల్నాడు జిల్లాలో 56,964 మంది ఓటర్లు ఉండగా, కష్ణాజిల్లాలో 63 వేల 190 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 78,238 మంది ఓటర్లు ఉన్నారు. ఆరు ప్రాంతాల్లో మొత్తం 416 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. జిల్లా కేంద్రమైన బాపట్లలో మొత్తం ఏడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మున్సిపల్ హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు బాపట్ల ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాలలో రెండు పోలింగ్ కేంద్రాల్లో పట్ట భద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మున్సిపల్ హైస్కూల్ 413 నెంబరు పోలింగ్ కేంద్రంలో541 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా 413/ఎం పోలింగ్ కేంద్రంలో 541 నుంచి 1041 వరకు 5 వందల మంది, 414 పోలింగ్ కేంద్రంలో 960 మంది, 415 పోలింగ్ కేంద్రంలో 560 మంది 415/ఎ పోలింగ్ కేంద్రంలో 586 మంది, 416 పోలింగ్ కేంద్రంలో 650 మంది, 416/ఎ పోలింగ్ కేంద్రంలో 570 మంది పట్టభద్రులైన ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అధికారులు ఏర్పాటు చేశారు. మొత్తంగా బాపట్లలో ఏడు పోలింగ్ కేంద్రాల్లో 4,375 మంది పట్టభద్రులైన ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. తెలుగుదేశం కూటమి అభ్యర్థిగా తెనాలికి చెందిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేస్తున్నారు. రాష్ట్ర మంత్రిగా పనిచేసి మూడుసార్లు శాసనసభ్యులుగా గెలిచిన ఆలపాటి 2024 ఎన్నికల్లో తెలుగుదేశం నుంచి పోటీ చేసే అవకాశాన్ని కోల్పోయారు.కూటమి సీట్ల సర్దుబాటులో భాగంగా అప్పట్లో తెనాలి స్థానాన్ని జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌కు కేటాయించటంతో ఆలపాటికి అవకాశం లేకుండా పోయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన అవకాశంతో ఎమ్మెల్సీ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. శాసనమండలిలో బలమైన వాణి వినిపిస్తూ ప్రజాతంత్ర వాదులతో కలిసిపోతూ తన ఇమేజ్ ను సొంతం చేసుకున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్. లక్ష్మణరావు బలమైన ప్రచారంతో ముందుకు దూసుకెళ్తున్నారు. మూడుసార్లు శాసనమండలిలో తనకున్న అపార అనుభవాన్ని ప్రచారం చేసుకుంటూ, మరోసారి అవకాశం కల్పించాలని అభ్యర్థిస్తున్నారు. శాసనమండలిలో అనేక సమస్యలను ప్రస్తావించటం ఆయా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో పోరాడి సాధించుకోవడంలో లక్ష్మణరావు క్రియాశీలక పాత్ర పోషిస్తూ వస్తున్నారనే పేరు గడించారు. శాసనమండలిలో అపార అనుభవం గల లక్ష్మణరావు గెలుపునకు జిల్లాలో సిపిఎం , సిఐటియు, యుటిఎఫ్ నాయకత్వం విశేషంగా కషి చేస్తోంది. శాసనమండలిలో ప్రజావాణిని వినిపించ గల సత్తా గల వ్యక్తి లక్ష్మణరావు ఈ ఎన్నికల్లో తిరిగి ఆయన విజయం తథ్యమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



ఎమ్మెల్సీ లక్ష్మణరావు

గిరిజనులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-చీమకుర్తి : మండల పరిధిలోని బక్కిరెడ్డిపాలెం గిరిజన కాలనీ కొమరగిరి వెంకటేశ్వరమ్మ, చలంచర్ల దుర్గ, చేవూరి సుబ్బాయమ్మపై దాడి చేసిన అగ్రకులస్తులను అరెస్ట్ చేసి, బాధితులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఎదుట నిరసన తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామ ర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శుక్రవారం భక్కిరెడ్డిపాలెం గిరిజన కాలనీకి చెందిన యానాది కులస్తులైన కొమరగిరి వెంకటేశ్వరమ్మ, చలంచల్ల దుర్గా, చేవూరి సుబ్బాయమ్మపై అగ్రకులస్తులు ఇస్తాలముడి సుబ్బులుతో మరో ముగ్గురు కలిసి దాడి చేసి కళ్లల్లో కారం చల్లి దుర్భాషలాడుతూ దాడి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు పేరం శ్రీనివాసరావు, గిరిజన ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పేరంసత్యం, కౌన్సిలర్ పి గంగయ్య, కెవిపిఎస్ మండల కార్యదర్శి తొట్టెంపూడి రామారావు, వివిధ ప్రజాసంఘాల నాయకులు ఆరె తోటి రాంబాబు, పిన్నిక శ్రీనివాసరావు, ఎలమందబాబు, శంకర్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎంపిడిఒ శ్రీనివాసరావు

అన్నదానం ప్రారంభం

ప్రజాశక్తి - నగరం

మండల కేంద్రమైన నగరంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమాన్నిఎంపిడిఒ బొర్రా శ్రీనివాస రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర ప్రాంతంలో ఉన్న ఈ దేవాలయం మహా పుణ్యక్షేత్రంగా బాసిల్లుతుందన్నారు. అధిక సంఖ్యలో ఇక్కడ పేదల వివాహాలు జరుగుతున్నట్లు తెలిపారు. దేవస్థానం కమిటీ చాలా బాగుందని ప్రశంసించారు. భక్తులందరికీ పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పిస్తూ ప్రతి శనివారం అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి ఎంపిడిఒ తన వంతు ఆర్థిక సహకారం అందజేశారు. ఈ సందర్భ:గా ఆలయ కమిటీ ఎండిపిఒ ఘనంగా సత్కరించింది. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గోవాడ తిరునాళ్లకు పగడ్బందీ ఏర్పాట్లు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి- అమృతలూరు

గోవాడ శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం తిరునాళ్లను పకడ్బందీగా నిర్వహించాలని రేపల్లె ఆర్‌డిఒ రామలక్ష్మి తెలిపారు. గోవాడ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో వివిధ శాఖల అధికారులతో తిరునాళ్ల నిర్వహణపై శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ తిరునాళ్ల సందర్భంగా ఈ నెల 24 నుంచి 28 వరకూ నిర్వహించేకార్యక్రమాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆయా శాఖల అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. తిరునాళ్లకు సుమారు రెండు లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. దేవాలయం చుట్టూ చేసే ప్రదక్షణలకు ఆటంకం లేకుండా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. తెనాలి,రేపల్లె,పొన్నూరు,బాపట్ల ఆర్‌టిసి డిపోల నుంచి ఏర్పాటు చేస్తున్న బస్సులను కూడా రాకపోకలకు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని డిపో మేనేజర్లను ఆదేశించారు. ఆర్‌అండ్‌బి, ఇరిగేషన్ అధికారులు తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఇబ్బదులు లేకుండా చూడాలని కోరారు. ముఖ్యంగా 26వ తేదీ అత్యధికంగా భక్తులు దేవస్థానానికి ట్రాక్టర్లు, టైరు బండ్లు వివిధ వాహనాలతో ప్రభలు ఏర్పాటు చేసుకుని రానున్న దష్ట్యా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎక్కడకక్కడ పికెటింగులు, బారీకేడ్లు, పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా దేవాదాయ శాఖ అధికారులు దగ్గరుండి ఆయా శాఖల అధికారుల పర్యవేక్షణలో అత్యంత వైభవంగా నిర్వహించే విధంగా ఒకరికొకరు సహకరించుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తిరునాళ సమయంలో నాలుగు రోజులపాటు ఎలాంటి అక్రమ మద్యం అమ్మకాలు, జూదాలు నిర్వహించకుండా ఎక్సైజ్ శాఖ అధికారులు, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎఫ్ఒ అనుపమ, రేపల్లె డిఎస్‌పి ఆవుల శ్రీనివాసరావు, ఎంపిడిఒ శేషమాంబ, అమృతలూరు, చెరుకుపల్లి మండలాల తహశీల్దార్లు, ఆయా శాఖల అధికారులు, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌డిఒ రామలక్ష్మి

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండలంలోని చిన్నదోర్నాల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి శనివారం గ్రామపెద్దలు మారంరెడ్డి కాశిరెడ్డి రూ.10 వేలు, జడ్డు వెంకటేశ్వరరెడ్డి రూ.5 వేలు, గుండారెడ్డి వెంగళరెడ్డి రూ.5 వేలు, చింతల సచివాలయ ఉద్యోగి పసుపులేటి సుదర్శన్‌రావు, రూ.5 వేలు, ఆడుసుమల్లి వెంకటనారాయణ రూ.5 వేలు రూపాయలు మొత్తం రూ.30 వేల ప్రధానోపాధ్యాయులు మండ్ల శ్రీనివాసులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సుబ్బారావు, పాలకీటి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నిత్యావసరాలు అందజేస్తున్న ఏడీ అర్చన

సేవా కార్యక్రమాలు అభినందనీయం

విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ అర్చన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

దోస్తీ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయమని విభిన్న ప్రతిభావంతులశాఖ ఏడీ అర్చన అన్నారు. ఒంగోలు సంతపేటలోని దివ్యాంగుల) హాస్టల్లో ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో వికలాంగులకు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఏడీ అర్చన ముఖ్యఅతిథిగా హాజరై వికలాంగులకు నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, నత్తల శ్రీనివాసరావు దివ్యాంగుల హాస్టల్ నిర్వాహకులు శివకష్ణారెడ్డి, రమణయ్య, నరాల కష్ణయాదవ్ పాల్గొన్నారు.

ఉద్యోగాలకు 'శ్రీహర్షిణి' విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాలలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ కోసం (ఆపరేషన్) కోసం శనివారం ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. ఈ ఎంపికలలో శ్రీ హర్షిణి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు 21 మంది ఎంపికయ్యారు. వీరిని నాలుగవ సంవత్సరం నుండి బ్యాంకు మేనేజర్‌గా పదోన్నతి కల్పిస్తామని హెచ్‌ఆర్ అంజన కుమార్, నాగార్జున తెలియజేశారు. ఈ ఉద్యోగం పూర్తిగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో ఉండి చేసే ఉద్యోగమని తెలియజేశారు. విద్యార్థులను చైర్మన్ గోరంట్ల రవికుమార్ అభినందించారు.

సబ్సిడీ రుణాల నిధులు విడుదల చేయాలి

దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పెత్తందారీ కులాలు, బీసీలకు మంజూరు చేసినట్లే ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు సబ్సిడీ రుణాలు నిధులు విడుదల చేయాలని దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. శనివారం బాపట్ల జిల్లా మేదరమెట్ల జరిగిన పాత్రికేయుల సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ ఎకనామికల్లీ వీకర్ సెక్షన్ పేరిట కమ్మ, రెడ్డి, కాపు, క్షత్రియ, బ్రాహ్మణ వైశ్య కులాలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు సబ్సిడీ రుణాలు ప్రకటించి.. ఆన్‌లైన్ ఆపివేయటం ఆశ్చర్యంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కాకుమాను రవి, ఎర్రమల శ్రీను, అంబేద్కర్ ఆశయ సమాజ్ యువ నాయకులు తిరుపతిస్వామి పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే

రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. జాతీయ రహదారి భద్రతా మసోత్సవాల ముగింపు సందర్భంగా రోడ్డు భద్రత నిబంధనలపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలను కలెక్టర్ జె.వెంకటమురళి అభినందించారు. స్థానిక బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో రవాణా శాఖ వారు నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్స్‌తో పాటు మెమెంటోలను అందజేశారు. జిల్లా రవాణాశాఖ అధికారి టి.కె. పరంధామరెడ్డి మాట్లాడుతూ తాము నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీల్లో పి.శ్రీవల్లి మొదటి బహుమతి, జె.షణ్ముఖ ప్రియ రెండవ బహుమతి, టి. సన్నిధి మూడవ బహుమతి మరియు ఎన్. మాధురి, పి.వర్షిక కన్సోలేషన్ బహుమతులు



వ్యాస రచన పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కలెక్టర్ వెంకటమురళి

పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసన్న కుమారి, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ పి. అంకమ్మరావు, రోడ్డు సేఫ్టీ మెడికల్ ఆఫీసర్ ఎ.నరేంద్రకుమార్, బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు జి.హేమలత పాల్గొన్నారు.

కోరిశపాడు రిజర్వాయర్

పనులను వేగవంతం చేయాలి

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కోరిశపాడు రిజర్వాయర్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. ఎర్రం చిన్నపోలిరెడ్డి ఎత్తిపోతల పథకం పనులకు సంబంధించి శనివారం అధికారులతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు 100 శాతం పనులు పూర్తి అయినందున 1వ డివిజన్ ప్రధాన కార్యాలయాన్ని ఒంగోలు నుంచి బాపట్లకు తరలించేందుకు సహేతిక కారణాలను తెలుపుతూ ప్రతిపాదన తయారు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆయన ఆదేశించారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ నుండి 1.33 టీఎంసీ లతో బాపట్లలో 20 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఏర్పాటు చేయబడిన కొరిసపాడు రిజర్వాయర్ పనులను మ్యాప్ ద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీహరి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. కొరిశపాడు రిజర్వాయర్ లో మిగిలిన పనులను పూర్తి చేసేందుకు కావలసిన భూమిని సేకరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయజ్యోతి, చీరాల వాటర్ రిసోర్స్ డిప్యూటీ ఇంజనీర్ సుజాత, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని వినతి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ కోరింది. శనివారంనాడు అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ యూనియన్ నేతలు ఒంగోలు సిడిపిఓ కెవిపి రాజకుమారికి వినతి పత్రం అందించారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు టి. మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ హామీల పరిష్కారం కోరుతూ ఫిబ్రవరి 17న ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తలపెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ ఒంగోలు ప్రాజెక్ట్ కార్యదర్శి కె. ఏమీమా పాల్గొన్నారు.



మాట్లాడుతుఉన్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

రహదారి భద్రత అందరి బాధ్యత

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, రహదారి భద్రత అందరి బాధ్యతని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం ఒంగోలు ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో జరిగిన సభలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముగింపు సభకు ఉప రవాణా కమిషనర్ ఆర్.సుశీల అధ్యక్షత వహించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు షీల్డ్స్, ప్రశంసా పత్రాలను కలెక్టర్ అన్సారియా, మేయర్ గంగాడ సుజాత అందజేశారు. కార్యక్రమంలో రహదారులు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్.పున్నయ్య, ట్రామా కేర్ సెంటర్ డాక్టర్ గోపీనాథ్, ఎన్‌హెచ్‌ఏఐ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్, ఉద్యాన శాఖ నుంచి రాజశేఖర్, రైజ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ , ఎంవిఐలు కిరణ్ ప్రభాకర్, రామచంద్రరావు, సురేంద్ర కుమార్, ఏఎంవిఐలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పదవికి వన్నె తెస్తా..: తోటపల్లి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం సమస్యలపై పోరాడుతూ ఇచ్చిన పదవికి వన్నె తెస్తానని ఏపి వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం కొత్త సహాధ్యక్షుడు తోటపల్లి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా వ్యవసాయశాఖ జిల్లా వనరుల కేంద్రం కార్యాలయంలో అభినందన సభను శనివారం నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా విస్తరణ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.రమణయ్య, శివగంగ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావుతో పాటు ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షులు కె.శరత్‌బాబు, కార్యదర్శి కష్ణారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట సుబ్బయ్య, కార్యదర్శి వెంకటేష్ తో పాటు ముఖ్య సంఘాల నేతలు పాల్గొని తోటపల్లి శ్రీనివాసరావుని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నేతలు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

17న సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పూర్తయ్యేందుకు వచ్చే బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఈ నెల 17వ తేదీన మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా తలపెట్టామని, ఆ ధర్నాలో పశ్చిమ ప్రాంత రైతాంగంతో పాటు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్‌లో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి చిత్తారి పెద్దన్న అధ్యక్షతన శనివారం జరిగిన సిపిఐ కార్యకర్తల సమావేశంలో ఎంఎల్ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వెలిగొండ పూర్తి చేసేందుకు ఒత్తిడి చేయాలని, నిర్వాసితులను ఆదుకునేంత వరకు అందరం అండగా నిలబడాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండీ పశ్చిమ ప్రకాశం అన్యాయానికి గురవుతోందన్నారు. కనీసం తాగు, సాగునీటి అవసరాలు తీర్చే వెలిగొండ కోసం తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తే తప్ప పూర్తయ్యే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి హనుమారెడ్డి, సిపిఐ నాయకులు షేక్ కాశిం, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వతోముఖాభివృద్ధికి బాలోత్సవాలు దోహదం

- ఉత్సాహపూరితంగా వేడుకలు ప్రారంభం
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



చిన్నారులతో 'బాలోత్సవం' కమిటీ నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

బాలోత్సవ కార్యక్రమాలు బాలల అభ్యున్నతితో పాటు దేశ సర్వతోముఖాభివద్ధికి దోహదపడతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రకాశం బాలోత్సవం ద్వితీయ పిల్లల పండుగ వేడుకలు' శనివారం రాత్రి పివిఆర్ గ్రౌండ్స్ లో ఘనంగా ప్రారంభమయ్యాయి. కమిటీ ఉపాధ్యక్షులు దామా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ప్రారంభసభలో పలువురు వక్తలు మాట్లాడారు. అమరావతి బాలోత్సవం కార్యదర్శి యువి రామరాజు మాట్లాడుతూ బాలలు దేశ భవిష్యత్తని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత పెద్దలపై ఉందన్నారు. కమిటీ అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బాలల్లో సజనాత్మకతను వెలికి తీసేందుకు బాలోత్సవాలు దోహదపడతాయన్నారు. నిర్వాహకులు షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ బాలోత్సవం ద్వారా విద్యార్థులలో పోటీతత్వం అలవడుతుందన్నారు. కమిటీ ప్రధాన కార్యదర్శి కె సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బాలోత్సవాల ద్వారా విద్యార్థులలో సంస్కృతి సంప్రదాయాలు అలవడతాయని తెలిపారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు..

ఈ సందర్భంగా పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. ఒంగోలు పరిసర ప్రాంతాలలోని సరస్వతి డాన్స్ అకాడమీ, శివకుమారి డాన్స్ అకాడమీ, నారాయణ పబ్లిక్ స్కూల్, సురేష్ డాన్స్ అకాడమీ, వేదశ్రీ స్కూల్, చందూ డాన్స్ అకాడమీ సాయిబాబా సెంట్రల్ పబ్లిక్ స్కూల్ తదితర పాఠశాలల, డాన్స్ అకాడమీల విద్యార్థులు దేశభక్తి గేయాలు, క్లాసికల్ సాంగ్స్ వంటి వాటిపై చేసిన ఆద్యంతం ఆకట్టుకున్నాయి. తొలుత ఫ్యాన్సీ డ్రెస్



సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు

ప్రదర్శనలో పాల్గొన్న బాల బాలికలు ఆకట్టుకున్నారు. అనంతరం విజేతలకు మెమెంటోలు బహుకరించారు. కార్యక్రమంలో ఫ్రీ బర్డ్స్ ఫుడ్ లిటరేచర్ క్యాంపు నిర్వాహకులు నాయుడు మల్యాద్రి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రామచంద్ర రెడ్డి, సభ్యులు ఎస్ రవి, జయప్రకాష్, యు.భాస్కర్, బి.తిరుపతయ్య, జి.ఉమామహేశ్వరి బాలోత్సవం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



స్పెయిన్ దేశం నుండి వచ్చిన లేఖలు చూపుతున్న విద్యార్థులు

స్పెయిన్ నుండి ఐలవరం చేరిన పెన్పాల్ లేఖలు

ప్రజాశక్తి- భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం స్పెయిన్ దేశం నుండి విద్యార్థులు విడుదల చేసిన పెన్పాల్ లెటర్స్ చేరాయి. ఈ లెటర్లను పాఠశాల హెచ్ఎం మాచర్ల మోహనరావు ఓపెన్ చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా అందులో ఉపాధ్యాయుల పచారు హరికష్ణ విద్యార్థులకు స్కైప్ ద్వారా పలు దేశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో సంభాషిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే ఇటీవల ఐలవరం నుండి అమెరికాకు పెన్పాల్ లెటర్స్ చేరగా నేడు స్పెయిన్ నుండి ఐలవరం విద్యార్థులకు లెటర్లు అందాయన్నారు. దీని ద్వారా విద్యార్థుల్లో ఆంగ్ల భాష పట్ల మక్కవ కలుగుతుందన్నారు. ఈ మేరకు ఆంగ్ల ఉపాధ్యాయులు పచ్చారు హరికష్ణను ఆయన అభినందించారు.



రైతుల దగ్గర ఆధారాలు పరిశీలిస్తున్న తహసిల్దారు

పరిహారం చెల్లిస్తేనే అంగీకారం

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

తమకు పరిహారం చెల్లించకుండా రోడ్డు నిర్మించడానికి తాము సహకరించేది లేదని ఉప్పలపాడు రైతులు తేల్చి చెప్పారు. బికెవి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందకపోవడంతో రైతులు రోడ్డుపై గుంత తీసి రోడ్డు నిర్మాణ పనులను నిలిపివేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తహశీల్దారు మంజునాథరెడ్డి ఆ ప్రదేశాన్ని శనివారం పరిశీలించారు. రైతుల భూములకు సంబంధించిన ఆధారాలు సరిచూశారు. అవార్డు పాసైన వారందరికీ త్వరలో నగదు వస్తాయని, జీరో అవార్డు ఉండే వాటిని సరిచేసి వారికి కూడా త్వరలో నగదు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, రోడ్డు నిర్మాణం సక్రమంగా జరిగేలా సహకరించాలని తహశీల్దారు రైతులను కోరారు. దాదాపు ఆరు నెలలుగా పరిహారం రాకున్నా రోడ్డు నిర్మాణంకు పూర్తి సహకారం అందించామని, రోడ్డు పూర్తయి కాంట్రాక్టర్ వెళ్లిపోతే తమకు పరిహారం వచ్చే అవకాశం లేనందున తాము ఇక సహకరిం చలేమని చెప్పారు. తమను ఇబ్బంది పెట్టవద్దు అంటూ రైతులు తహసిల్దార్ మంజునాథరెడ్డిను కోరారు. ఒకే సర్వే నెంబర్లోని భూమికి సంబంధించి ఒకరికి నగదు రాగా, మరొకరికి రాలేదని, అన్ని పంటలు పండే పొలాలను తీసుకొని పరిహారం చెల్లించకపోతే తాము ఎలా బతకాలని ప్రశ్నించారు. వెంటనే పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ళ మల్లికార్జునరెడ్డి కోరారు. కార్యక్రమంలో సిద్దు వెంకటరెడ్డి, పాలుగుళ్ల రత్నారెడ్డి, నామాలు రెడ్డి, బుడే సాహెబ్ పాల్గొన్నారు.

వరిగడ్డి అందజేత

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కారంచేడు రైతులు ఘంటా గిరీష్ కుమార్, ఇతరులు గోశాలకు ఉచితంగా ఇచ్చిన 10 ట్రక్కుల వరిగడ్డిని రవాణా ఖర్చులు రూ.50వేలు అందజేశారు. రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు చప్పిడి వీరయ్య, మురళీ సుధాకరరావు, మలాది శ్రీనివా సరావు, షేక్ మహమ్మద్ రఫీ, చిన్ని మురళీకష్ణ, యు రామకోటేశ్వరావు, కె నాగయ్య, జి సుబ్రహ్మణ్యం, వి శ్రీనివాసరావు, గోశాల సుబ్బారావు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

సిడిపిఒకి అంగన్వాడీల వినతి



సిడిపిఓ కు వినతి పత్రం అందజేస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి - అమతలూరు

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చే జీవో ఇవ్వాలని కోరుతూ ఈనెల 17న రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి ప్రాజెక్టు ఆఫీసుల వద్ద నిరసన, రాయబార కార్యక్రమం జరుగుతున్నట్లుగా ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మికి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు రత్నకుమారి ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు అనేక సేవలందిస్తున్నారని అన్నారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు రకరకాల పెట్టుబడులు పెట్టి సెంటర్లు నిర్వహిస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 తర్వాత అంగన్వాడీల వేతనాలు పెరగలేదని తెలిపారు. అంగన్వాడీల వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కొరకు 42 రోజులపాటు సమ్మె నిర్వహించిన సందర్భంగా 2024 జూలై నెలలో వేతనాల పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చినా నేటికీ పరిష్కారం కాలేదన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అమర్తలూరు సెక్టార్ లీడర్ సుజాత, యలవర్రు సెక్టార్ లీడర్ సుజాత, సిఐటియు నాయకులు పి మనోజ్ కుమార్, తంగిరాల వెంకటేశ్వర్లు, బుల్లెమ్మ, రాణి పాల్గొన్నారు.

వెలిగండ్ల : ఈనెల 17న స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్వాడీ కార్యకర్తల ధర్నా జయప్రదం చేయాలని అంగన్వాడి యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు యక్కంటి రాధ, ముక్కు మహాలక్ష్మి కోరారు. సిడిపిఒ సరోజినీకి డిమాండ్లతో కూడిన వినతి పత్రం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు 0 నుంచి 5ఏళ్ల లోపు పిల్లలకు, బాలింతలు, గర్భవతులకు 1975 నుంచి సేవలు అందిస్తున్నారని అన్నారు. చాలీచాలని వేతనాలతో ప్రభుత్వ పథకాలు అమలు చేస్తూ సౌకర్యాలు లేని కార్మికులుగా జీవిస్తున్నామని అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా వెట్టి చాకిరి చేపించుకుంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. 2019 నుంచి ఇప్పటిదాకా వేతనాలు పెరగలేదని అన్నారు. ఇప్పటికీ 50ఏళ్లు కావస్తున్న అంగన్వాడీ కార్యకర్తల జీవన ప్రమాణాలు మెరుగు పడలేదని అన్నారు. గత ప్రభుత్వంలో 42 రోజులపాటు సుదీర్ఘ సమ్మె చేసిన సందర్భంగా కొన్ని డిమాండ్స్ సాధించుకున్నట్లు తెలిపారు. కనీస వేతనం రూ.32వేలు, గ్రాడ్యుటి, సంక్షేమ పథకాలు, మినీ సెంటర్లను మెయిన్ సెంట్రర్లుగా మార్చటంలో ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేస్తామని చెప్పి ఎనిమిది నెలలు అవుతున్న నేటికీ చేయలేదని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రఫీయా, డి అనురాధ, సలోమి, ఉమా, నారాయణమ్మ, కెవి లక్ష్మి పాల్గొన్నారు.



సిడిపిఓ సరోజినీకి వినతి పత్రం అందిస్తున్న నాయకులు

నిరుద్యోగ వ్యవసాయ పట్టభద్రులకు 'అగ్రి బిజినెస్'

ప్రజాశక్తి - బాపట్ల

నిరుద్యోగ వ్యవసాయ పట్టభద్రులకు అగ్రి క్లినిక్స్, అగ్రి బిజినెస్ సెంటర్ పథకం ఆశాకిరణం వంటిదని జిల్లా వ్యవసాయ అధికారి వై రామకష్ణ అన్నారు. స్థానిక బాపట్ల వ్యవసాయ కళాశాలలో నిరుద్యోగ వ్యవసాయ పట్టభద్రులకు ఉపాధి అనే అంశంపై శనివారం జరిగిన నాబార్డ్ వర్క్ షాప్కు ఆయన హాజరయ్యారు. వ్యవసాయ విద్య చివరి యేడాది విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వ్యవసాయ డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉద్యోగాన్వేషణతో నిరాశ చెందకుండా ఈ పథకం లబ్ది చేకూరుస్తుందని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి నిరుద్యోగ వ్యవసాయ పట్టభద్రుడికి వ్యవసాయ, వ్యవసాయ సంబంధిత వ్యాపారం, పరిశ్రమల స్థాపనకై రూ.20లక్షల వరకు బ్యాంకుల ద్వారా వ్యక్తిగత రుణ సదుపాయం కల్పిస్తుందన్నారు. సమిష్టిగా పరిశ్రమల స్థాపనకు రూ.కోటి వరకు రుణం బ్యాంకుల ద్వారా మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రుణం పొందిన యువతకు నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్ టెన్షన్ మేనేజ్ మెంట్ ద్వారా 30నుండి 45రోజుల పాటు నిపుణులచే ఆయా రంగానికి సంబంధించిన శిక్షణను ఉచితంగా అందిస్తుందన్నారు. కస్టమ్ హైరింగ్ సెంటర్ల పై విద్యార్థులకు వివరించారు. వ్యవసాయ సంబంధిత ప్రాజెక్టులను రూపొందించుకుని ఈ ఋణ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోని మరింత మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ అసోసియేట్ డీన్ ఎస్ఆర్ కోటేశ్వరరావు, నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి రవి కుమార్, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ శివకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి రామకష్ణ

ప్రమాణాలతో కూడిన విద్య అందించాలి

ప్రజాశక్తి - బాపట్ల

ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించి విద్యార్థి అభ్యున్నతికి ఉపాధ్యాయులు కషి చేయాలని సమగ్ర శిక్షా సహిత విద్యా విభాగం కో ఆర్డినేటర్ ఎం జ్యోత్స్న సూచించారు. మండలంలోని అప్పికట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన పాఠశాల క్లస్టర్ సమావేశంలో ఆమె మాట్లాడారు. వెనుక బెంచి విద్యార్థులకు కూడా పూర్తిస్థాయి అక్షర జ్ఞానం అందించే విధంగా విద్యాబోధన జరగాలన్నారు. పేద దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందేలా కృషి చేయాలని కోరారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు సంబంధిచి ప్రశస్థ యాప్ ద్వారా వారి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక విద్యా సాంకేతిక అవగాహన కల్పిచాలన్నారు. సమావేశంలో క్లస్టర్ పరిశీలకులు సిహెచ్ అబ్రహం, హైస్కూలు క్లస్టర్ ఛైర్ పర్సన్ యువి సుధారాణి, క్లస్టర్ కార్యదర్శి ఎం సురేష్, టి మాణిక్యరావు, అర్షతుల్లా, వి కిరణ్ బాబు, శివకుమారి, జిలాని, మాధవి, జయరావు, సువర్ణల, స్వర్ణ కుమారి, శ్రీనివాసరావు వేంకటేష్ పాల్గొన్నారు.

యద్దనపూడి : స్థానిక ఉన్నత పాఠశాల నందు శనివారం కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రత్యామ్నాయా పాఠశాలల కోర్డినేటర్ సత్య సాగర్ మాట్లాడుతూ బాషా నైపుణ్యాలు విద్యార్థుల్లో పెంచాలని అన్నారు. క్లస్టర్ కాంప్లెక్స్ల లక్ష్యాలు, వాటిని సాధించే విధానం, విద్యార్థుల నమోదు గురించి చర్చించారు. సిలబస్ ఎంత వరకు పూర్తయిందనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. సి, డి గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో తర్ఫీదు ఇవ్వాలని చెప్పారు. ఇంగ్లీషు బోధనలో మెళుకువలు, గణితం సులువుగా ఎలా బోధించాలి, ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఐదు తరగతులు ఎలా బోధించాలి, బోధనలో సూచించిన లక్ష్యాలను ఎలా చేరుకోవాలి, కష్టమైన పాఠ్యాంశాలను సులువుగా ఎలా బోధించాలి, బోధనలో మెళుకువలను వీడియోల ద్వారా ప్రదర్శించారు. ఉత్తమ బోధనా పద్ధతులు గురించి చర్చించారు.



వధువు భారతిని ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్ర

ప్రజాశక్తి - వెలిగండ్ల

మండలంలోని రామగోపాలపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బొబ్బా తిరుపతిరెడ్డి కుమార్తె భారతి వివాహ వేడుకలకు శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరై వధువును ఆశీర్వదించారు. అనంతరం టిడిపి నాయకులతో కలిసి గన్నవరం బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఇంజనీరింగు అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని చెప్పారు. రానున్న వర్షాల నాటికి పరిసర గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని చెప్పారు. కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ అధ్యక్షుడు బీరం వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వరరెడ్డి, రైతు నాయకుడు కేలం ఇంద్ర భూపాల్రెడ్డి, మీనిగ కాశయ్య, కొండ్రు విజయభాస్కరరెడ్డి, యేరువ చెంచిరెడ్డి, గజ్జల లక్ష్మణరెడ్డి, బత్తుల వెంకటనారాయణరెడ్డి, పోకల పుల్లారెడ్డి, కారంపూడి వెంకటేశ్వర్లు, ఒంగోలు శ్రీను, టి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - దర్శి

స్థానిక డివిఎస్ నగర్ చెందిన కోటంశెట్టి నరేంద్ర పుట్టినరోజు సందర్భంగా దర్శి కురిచేడు రోడ్డులోని శ్రీ షిరిడి సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. అన్నదానం చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని అన్నారు. కార్యక్రమం నిర్వహించిన కోటంశెట్టి బ్రదర్స్, నిర్వాహకులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న కోటంశెట్టి బ్రదర్స్

పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని అమర్తలూరు సిడిపిఒ గోగినేని విజయలక్ష్మి తెలిపారు. ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీలకు పోషణ్ బీ, పడాయి బీపై గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ శిక్షణా తరగతుల్లో నేర్చుకున్న అంశాలను అంగన్‌వాడీలు తప్పనిసరిగా పాటించి అమలు చేయాలన్నారు. మూడో రోజు శిక్షణలో భాగంగా చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. 0 నుంచి 3 సంవత్సరాల లోపు చిన్నారులకు అందించాల్సిన పోషకాహార చర్యలు, మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు చేపట్టాల్సిన విద్యాపరమైన అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కొల్లూరు : ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల విద్యపై అంగన్‌వాడీలు దష్టి సాధించాలని భవిత కేంద్రం ఉపాధ్యాయుడు ధనరాజు తెలిపారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో పోషన్ బీ, పడాయిబీపై అంగన్‌వాడీలకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు ముగిశాయి. ముగింపు సందర్భంగా ధనరాజ్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల లోపు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి సరైన వైద్య సదుపాయాలు అందించాలన్నారు. పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయించాలన్నారు. అసిస్టెంట్ సిడిపిఒ విజయరాణి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందజేయాలన్నారు. వారికి ఆరోగ్య సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ విజయలక్ష్మి, పజరున్నాస, మాణిక్యం, డిఇఒ సునీత, బిడిసి లక్ష్మి అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా కొల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషన్ బీ, పడాయిబీపై అంగన్‌వాడీలకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా అమృలూరు ఎసిడిపిఒ విజయరాణి మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన



మాట్లాడుతున్న సిపిడిఒ విజయలక్ష్మి

అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ విజయలక్ష్మి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

వేమూరు : చుండూరు మండలం మోదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా పోషన్ బీ, పడాయిబీపై అంగన్‌వాడీలకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా సిడిపిఒ విజయలక్ష్మి మాట్లాడుతూ చిన్నారుల పోషణ, విద్య గురించి వివరించారు. సున్నా నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు 'నవచేతన,' మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు' ఆదర్శిల' కార్యక్రమాల పెరుగుదల పర్యవేక్షణపై వివరించారు. వికలాంగ విద్యార్థులలో కనిపించే లోపాలను ముందుగానే గుర్తించటం, రక్తహీనత, నులిపురుగుల నివారణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నాగరాజుకుమారి, శకుంతల, అడపా లక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ కోటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పర్చూరు : ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను చిన్నతనం లోనే గుర్తించాలని సిడిపిఒ సుభద్ర తెలిపారు. స్థానిక వైఆర్ హైస్కూల్, యూపీ స్కూల్‌లో పోషన్ బీ, పడాయిబీపై గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ అంగన్‌వాడీలు ప్రత్యేక అవసరాల పిల్లల గురించి వారి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు ప్రత్యేకమైన శిక్షణ ఇస్తే వారు కూడా మిగతా పిల్లల్లాగే ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమం సూపర్ వైజర్లు అన్నపూర్ణ, దీపాదేవి, రాధ,అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కారంచేడు : చిన్నపిల్లలకు వచ్చే వైకల్యాన్ని ప్రారంభ దశలోనే గుర్తించాలని స్వర్ణ ప్రాథమిక వైద్యశాల వైద్యురాలు డాక్టర్ శాలిని తెలిపారు. మండల పరిధిలోని కొడవలివారిపాలెం జడ్‌పి హైస్కూల్‌లో అంగన్‌వాడీలకు మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు ముగిశాయి. ఈ సందర్భంగా డాక్టర్ శాలిని మాట్లాడుతూ చిన్నారుల్లో అంగవైకల్యాన్ని ముందుగానే గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

మేదరమెట్ల : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో అంగన్‌వాడీలకు పోషన్ బీ, పడాయిబీ గత మూడురోజులు శిక్షణా తరగతులు నిర్వహించారు. ముగింపు సందర్భంగా ఎంఇఒ వీరరాఘవయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు ఇందిరా, ఎ.అరుణకుమారి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పంగులూరు : అంగన్‌వాడీ కేంద్రాలలో ఇక నుంచి చదువులపై దష్టి సారించనున్నటు ముప్పవరం సెక్టార్ అంగన్‌వాడీ సూపర్ వైజర్ పద్మజ తెలిపారు. మండల పరిధిలోని కొండ మంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న పోషన్ బీ ,పడాయిబీ శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ ఇప్పటివరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్యం పైనే దష్టి సారించినట్లు తెలిపారు. పోషకాహారం అందించి, వారి ఆరోగ్యాలపై దష్టి పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : చిన్నారులకు అంగవైకల్యం కలగకుండా చిన్నతనం నుంచే చర్యలు తీసుకోవాలని పర్చూరు సిడిపిఒ గాదె సుభద్ర తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని సిడిపిఒ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషన్‌బీ, పడాయిబీ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు శిరీష,పద్మ, ద్రోణాదుల ప్రభుత్వ వైద్యశాల మెడికల్ ఆఫీసర్ దివ్య లహరి,సిహెచ్‌ఒ అనిత తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

ప్రజాశక్తి - పంగులూరు

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు శనివారం నిర్వహించారు. మండల పరిధిలోని పంగులూరు ,కొండ మంజులూరు, చందలూరు హైస్కూల్‌లో ఈ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. కొండ మంజులూరు హైస్కూల్‌లో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో బాపట్ల డిప్యూటీ విద్యాశాఖ అధికారి గల్ల వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్ర, సాంకేతిక రంగాల పట్ల ఆసక్తి కలిగించే విధంగా పాఠాలు బోధించాలన్నారు. 15 పాఠశాలల ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సమావేశం హాజరైనట్లు కొండ మంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇమ్మడిశెట్టి అనిత తెలిపారు. మండలలో మూడు కాంప్లెక్స్ సమావేశాలు విజయ వంతంగా నిర్వహించినట్లు ఎఒఇఒ వీరాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లు, ఎస్‌జిటి ఉపాధ్యాయులందరినీ ఒకేచోట చేర్చి క్లస్టర్ సమావేశాలు నిర్వహించినట్లు ఎంఇఒ ఆంజనేయులు తెలిపారు. వీటి ద్వారా విద్యా బోధన కుంటుపడకుండా ఉపాధ్యాయులు ఆన్‌లైన్ ద్వారా కొత్త బోధనా పద్ధతులు నేర్చుకుంటారన్నారు. ఒకటి నుంచి ఐదు వరూ బోధించే ఉపాధ్యాయులు ఒక్కొక్క గ్రూపుగాను, సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయులు ఎనిమిది గ్రూపులుగా చేసి ఆన్‌లైన్ విధానం ద్వారా బోధనా పద్ధతులు నేర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఈంవో-2 మల్లు నాయక్, ప్రధానోపాధ్యాయులు మంత్రునాయక్, హేమ్లా నాయక్, రమాదేవి, బాలునాయక్, పెద్దరాజు, గోపితో పాటు సిఆర్‌ఎంపిలు మూర్తి, శ్రీనివాసులు, యల్లయ్య, హనుమానాయక్, కోటేశ్వరరావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి-వేటపాలెం

ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. 216 జాతీయ రహదారిపై ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ఆపి పరిశీలించగా డ్రైవర్ వద్ద ఎలాంటి అనుమతులు లేవని ఎస్‌ఐ తెలిపారు. దీంతో ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌పై సమీక్ష

ప్రజాశక్తి - పర్చూరు

లోక్ అదాలత్‌లో రాజీపడదగిన కేసులను కక్షిదారులు రాజీ చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి శాంతి తెలిపారు.కోర్టు ప్రాంగణంలో పర్చూరు, ఇంకొల్లు, కారంచేడు, యద్దనపూడి మండలాల పోలీసు అధి కారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ వచ్చే నెల 8న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులు ఎక్కువ సంఖ్యలో లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యేటట్లు చూడాలని పోలీసు అధికారులకు సూచించారు. ఇరు వర్గాల వారి ఇష్టానుసారం తెలుసుకొని కేసులు పరిష్కరించాలన్నారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించబడిన కేసులపై అప్పీల్ కు వెళ్లే అవకాశం ఉండదని చెప్పారు. ఈ సమావేశంలో పోలీసు అధికారులు,పాల్గొన్నారు.

హోమియో మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

స్వచ్ఛ ఆంధ్ర - స్వేచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక అంబేద్కర్ కాలనీ ఎంపిపి పాఠశాలలోని చిన్నారులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మార్టూరు ఆయుర్వేద వైద్యశాల ఇన్‌ఛార్జి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అంజమ్మ,కొణిదెన వైద్యశాల ఫార్మసిస్ట్ తనూజ ఆధ్వర్యంలో హోమియో మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది శేషసాయి, ఖాజాబీ , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పునాదుల తవ్వకాల్లో బయట పడిన పురాతన విగ్రహం

ప్రజాశక్తి- సంతమాగులూరు : నూతన గృహ నిర్మాణం కోసం పునాదులు తీస్తుండగా పురాతన పోతురాజు శిలా విగ్రహం బయటపడింది. ఈ ఘటన సంతమాగులూరులో శనివారం చోటు చేసుకుంది. మాజీ సర్పంచి జమ్ముల నాగరాజు కుటుంబీకులు నూతన గృహం నిర్మించు కొనేందుకు పునాదులు తీస్తుండగా బండ రాయి తగిలిన శబ్దం వచ్చింది. శబ్దాన్ని గమనించిన పునాదులు తీసే కూలీలు పొడవైన రాతిని వెలికి తీసి పరిశీలించగా అది పురాతన పోతురాజు విగ్రహంగా గుర్తించారు. అనంతరం విగ్రహాన్ని బయటకు తీసి కడిగి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ విగ్రహాన్ని వేద పండితుల సలహా మేరకు స్థానిక శివాలయానికి చేర్చారు

పేర్లు నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి - పంగులూరు : వ్యవసాయ భూమి గల ప్రతి రైతుకు ఒ ప్రత్యేక రైతుగుర్తింపు సంఖ్య ఇవ్వటం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరంగా పారదర్శకంగా అందుబాటులోకి తీసుకురావచ్చు అని ఎ.సుబ్బారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని రేణింగవరం, అలవలపాడు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో రైతులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులకు 11 నెంబర్లతో కూడిన విశిష్ట సంఖ్య జారీ చేస్తున్నట్లు తెలిపారు.. రైతులంతా తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల ద్వారా ఈ గుర్తింపు సంఖ్య కోసం నమోదు చేయించుకోవాలన్నారు. విశిష్ట సంఖ్య పొందిన రైతులకు పిఎం కిసాన్ ,అన్నదాత సుఖీభవ, పంటల బీమా ,పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, లబ్ధి పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'ఇసుక' పాలసీని అమలు చేయాలని వినతి

ప్రజాశక్తి - చీరాల

ఉచిత ఇసుక పాలసీని చీరాలలో ఎందుకు అమలు కావడం లేదో అర్థం కావటం లేదని, అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఉచిత ఇసుక పాలసీ అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వైసిపి నాయకులు కోరారు. తహశీల్దారు గోపి కృష్ణను వైసిపి పట్టణ అధ్యక్షుడు యాతం మేరిబాబు ఆధ్వర్యంలో వైసిపి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ ఉచిత ఇసుక పాలసీని అడ్డుకోవద్దని ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ల అపవద్దని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పినప్పటికీ చీరాలలో అందుకు భిన్నంగా ఉందన్నారు. ఉచిత ఇసుక పాలసీ ఇక్కడ ఎందుకు అమలు అవట్లేదు తెలియటం లేదన్నారు.చీరాలలో అత్యధికంగా పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు నిత్యం సిమెంట్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. అయితే చీరాలలో



తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న వైసిపి నాయకులు

ఇసుక దొరకకపోవటం వింతగా ఉందిన్నారు. చీరాలలో జెసిబి, ట్రాక్టర్‌ను దహనం చేసినప్పటికీ భిన్నవైన వాతావరణం చూస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు యతం మేరి బాబు, బీసీ సెల్ అధ్యక్షుడు గవిని శ్రీనివాసరావు, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు వసుమల్ల వాసు, బీసీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు రాఘవ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆలయాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి : సిఐ

ప్రజాశక్తి- భట్టిప్రోలు

దేవాలయాల్లో తప్పనిసరిగా అర్చకులు, ఇఒలు దేవస్థానం ట్రస్టు సభ్యులు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని వేమూరు సిఐ ఆంజనేయులు తెలిపారు. భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ ఎం.శివయ్య ఆధ్వర్యంలో దేవాలయాల ఇఒలు , ట్రస్టు సభ్యులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ దేవస్థానాలలో అగంతకులు ప్రవేశించి చోరీలకు పాల్పడుతున్న దష్ట్యా తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నిందితులను గుర్తించవచ్చునన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా సిసి



మాట్లాడుతున్న సిఐ ఆంజనేయులు

కెమెరాలు ఏర్పాటు చేసి నేరం నియంత్రణకు, పోలీస్ సిబ్బందికి సహకరించాలని అనుకోరారు. ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది, దేవాలయాలు ఇఒ, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్
సురేంద్ర సస్పెన్షన్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ వి.వి సురేంద్ర విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ జె.వెంకటమురళి శనివారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. జిల్లాలో జరుగుతున్న సూక్ష్మ, చిన్న మధ్యతరగతి పరిశ్రమల సర్వేపై అధికారులను తప్పుదోవ పట్టించినందుకు ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ చెప్పారు.

ప్రజలను అప్రమత్తం చేసేందుకే 'పల్లె నిద్ర'
అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పించి ఆ ప్రాంతంలో నివాసముండే చెడు నడత కలిగిన వ్యక్తుల సమాచారాన్ని ప్రజల నుండి సేకరించేందుకు పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టినట్లు అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. బాపట్ల పట్టణంలోని మున్నావారిపాలెంలో జరిగిన పల్లెనిద్ర కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యలను తమ దష్టికి తీసుకొని వస్తే వాటిని చట్ట పరిధిలో పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ సీఐ రాంబాబు పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

సమస్యల పరిష్కారంలో నిరక్ష్యం వద్దు
వికలాంగుల ప్రత్యేక గ్రీవెన్స్‌కు 60 అర్జీలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వికలాంగుల అర్జీలను నిర్లక్ష్యానికి తావు లేకుండా పరిష్కరించాలని కలెక్టర్ తమీమ్అన్సారియా అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవనంలో పి.జి.ఆర్.ఎస్ హాలులో వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్, జేసీ గోపాలకృష్ణ, ఇతర శాఖల అధికారులు వికలాంగుల నుంచి అర్జీలను స్వీకరించారు. సుమారు 60 మంది వికలాంగులు సమస్యలు పరిష్కరించాలని అర్జీలు అందజేశారు. వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

'డిగ్రీ' మూల్యాంకనం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం డిగ్రీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ సంబంధించిన మూల్యాంకనం స్థానిక డిఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 16న ఉదయం 10 గంటల నుండి ప్రారంభం అవుతాయని క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ డి.కళ్యాణి ప్రకటనలో తెలిపారు. మొదటి సెమిస్టర్ సంబంధించిన అన్ని సబ్జెక్టుల పేపర్లు తమ వద్దకు వచ్చా యని పేర్కొన్నారు. యూనివర్సిటీకి సంబంధించిన అపా యింట్మెంట్ ఐడి కార్డులు తమ కళాశాలలో ఉన్నాయని, కళాశాల ప్రిన్సిపాల్ లేఖతో కార్డులు పొందవచ్చని ఆమె పేర్కొన్నారు

జిల్లా జైలులో 'స్వచ్ఛ ఆంధ్ర'

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు జిల్లా జైలులో 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు "స్వచ్ఛ ఆంధ్ర" ర్యాలీని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా కారాగార పర్యవేక్షణాధికారి వరుణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నోడల్ అధికారి, జిల్లా సబ్ జైళ్ల అధికారి మహమ్మద్ ఇర్ఫాన్, వైద్యాధికారి డాక్టర్ బ్రహ్మతేజ, జైలర్ శ్రీనివాసరావు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

కుందేరు వాగు
ఆక్రమణలకు గురికాకుండా చర్యలు
కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా


కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల నుంచి చీరాల, వేటపాలెం వరకు విస్తరించి ఉన్న కుందేరు వాగు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లో కుందేరు వాగు ఆక్రమణలు తొలగించడానికి తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ ,డ్రైనేజ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కుందేరు వాగు బాపట్ల చీరాల మండలాలలో ప్రవహిస్తుందన్నారు. కుందేరు వాగు కొన్ని చోట్ల 35 మీటర్లు మరి కొన్ని చోట్ల 75 మీటర్లు వెడల్పు ఉందని ఆయన చెప్పారు. కుందేరు వాగు బాపట్ల, చీరాల మండలాల్లో మూడు గ్రామాలను కలుపుతూ వెళుతుందన్నారు. దీనికి సంబంధించి సమగ్ర సర్వే రిపోర్ట్‌ను రూపొందించాలని ఆయన సర్వే శాఖ అధికారులను ఆదేశించారు. కుందేరు వాగు వెడల్పు చేయడానికి రెండువైపులా కాలువలు నిర్మించడానికి అవసరమైన డిపిఆర్ ప్రతిపాదనలను తయారు చేయాలని డ్రైనేజీ శాఖ ఇంజనీర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కుందేరు వాగులో ఉన్న చెట్లను వేలం నిర్వహించి తొలగించా లన్నారు. దాని ద్వారా వచ్చిన నిధులను కాలువ మరమ్మత్తులకు ఖర్చు చేయాలని సూచించారు. సమావేశంలో బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా, చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, డ్రైనేజ్ శాఖ ఇంజనీర్ సుబ్బారావు, బాపట్ల తహసిల్దార్ సలీమా, చీరాల తహసీల్దార్ గోపికష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో 'కంగారు మదర్ కేర్'
ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు జిజిహెచ్‌లో కంగారు మదర్‌కేర్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తమీమ్అన్సారియా ఆదేశించారు. జిజిహెచ్‌లో గైనిక్ విభాగాలను శనివారం పరిశీలించారు. కలెక్టర్ చొరవతో ఇప్పటికే కనిగిరి సిహెచ్‌సిలో కంగారు మదర్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. జిజిహెచ్‌లో కూడా అలాంటి తరహా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా వార్డులని పరిశీలించారు. బ్రాండింగ్, బెడ్స్ అవసరమైన సదుపాయాలు వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

రిపేర్ చేసిన వాష్‌రూమ్స్ తనిఖీ

జిజిహెచ్, గైనిక్ విభాగాల వార్డులో రిపేర్ పనులని కలెక్టర్ పరిశీలించారు. గతంలో కలెక్టర్ తనిఖీలలో వాష్ రూమ్ టైల్స్ మార్చాలని, వెంటనే మర్మతులు చెయ్యాలని అదేశించారు. శనివారం జిజిహెచ్‌కు వచ్చిన కలెక్టర్ పనులను పరిశీలించారు. సూపరింటెండెంట్, ఎపిఎంఐడిసి అధికారులను ప్రశంసించారు. మిగిలిన పనులని కూడా త్వరితగతిన పూర్తి చెయ్యాలని అదేశించారు. కలెక్టర్ వెంట అడ్మినిస్ట్రేటర్ ఆదెయ్య, ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్.కిరణ్‌కుమార్, గైనిక్ హెచ్ఒడి డాక్టర్ సంధ్యారాణి, సిఎస్ ఆర్ఎంఒ మాధవీలత, డిసిహెచ్ఎస్ డాక్టర్ సూరిబాబు, చీమకుర్తి సిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ సంపూర్ణమ్మ, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ హేమంత్, డాక్టర్ చెంచయ్య ఉన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

ఆహ్లాదకర వాతావరణం కోసం కృషి
కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రేపటితరం కోసం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరు కషి చేయాలని కలెక్టర్ జె.వెంకట మురళి ప్రజలకు పిలుపు నిచ్చారు. శనివారం బాపట్ల పట్టణంలో 32వ వార్డు చంగల్‌రావు తోటలో 'స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివాస్' కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. 32వ వార్డు చంగల్ రాయుడు తోటలో చెత్త నుండి సేకరించిన ఎరువు ద్వారా పూల మొక్కలు, పండ్లతోటలను సాగుచేస్తున్న పుష్ప అనే మహిళ గహాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. గృహిణి పుష్పను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, బాపట్ల తహశీల్దార్ సలీమా పాల్గొన్నారు.

3 రోజుల్లో సర్వే పూర్తి చేయాలి

జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల సర్వేను 3 రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో సూక్ష్మ మధ్యతరగతి పరిశ్రమల సర్వేను పూర్తి చేయడానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సూక్ష్మ ,చిన్న, మధ్యతరగతి పరిశ్రమల సర్వేను డ్రై మోడ్‌లో చేపట్టాలని అధికారులకు సూచించారు. సర్వే జాబితాలో ఉన్న డూప్లికేట్ పేర్లను వేరు చేసిన జాబితాలను ఎంపీడీఓలకు ఇవ్వాలని సూచించారు. జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల సర్వే చేపట్టడానికి సచివాలయ సిబ్బంది సహకారం తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి బి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.


మొక్కను నాటిన కలెక్టర్ వెంకటమురళి

సమస్యలపై గళం

జిల్లాపరిషత్ సమావేశంలో సమస్యలపై గళం వినిపించారు. సభ్యుల్లో స్థాయిల్లేకుండా ఎమ్మెల్యేలు మొదలు జడ్పీటీసీలు, ఎంపీపీలు వరకూ అందరూ క్షేత్రస్థాయిలో సమస్యలపై ఏకరువు పెట్టారు. ఎజెండాలో ఉన్న అంశాలపై చర్చ సాగినప్పుడు అవకాశం ఉన్న వారంతా మాట్లాడారు. అందరూ సమస్యల పరిష్కారం కోరారు. అన్నింటికీ మూలనమైన ధనం కీలకం. నిధుల్లేకుండా ఏ పనులు కావన్నదీ అమాత్యులకు తెలుసు. అందుకే ప్రభుత్వం తరపున ఆచీతూచీ సమాధానాలు చెప్పారు. వ్యూహాత్మకంగానే నడిపారు. అధికారుల కంటే మంత్రులే ఎక్కువ స్పందించి సమాధానాలు చెప్పారు. అయితే నిధులదే ఇప్పుడు పెద్ద అవాంతరంగా మారింది. మరోవైపు సిపిఎం కూడా వెనుకబాటుకు రూ.10 వేల కోట్లు కేటాయించాలని మంత్రులకూ వినతిపత్రాలు ఇచ్చారు.



అయితే ఏ పనులు చేయాలన్నా ఇప్పుడు నిధుల్లేవు. చేసిన పనులకూ నిధుల్లేవు. బిల్లులు రావడం లేదు. కొత్తగా ఏ పనులూ చేపట్టడానికి ముందుకు రావడం లేదు. ఏదేమైనా వెనుకబాటును అధిగమించేందుకు నిధులు రాబట్టాలి. కేంద్రంపై ఒత్తిడి తేవాలి. ఆ దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. ఆఖరు నిమిషంలో ప్రోటోకాల్ రగడ నడిచింది. ఇది రాజకీయ నాటకీయ పరిణామంగా భావించక తప్పదు.

రాష్ట్ర ప్రభుత్వం 'సర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' పేరుతో కొత్త కార్యక్రమాలు చేపట్టింది. జిల్లాలో 15 వేల ఇంకుడు గుంటలను చేపట్టాలని డ్వామా అధికారులకు లక్ష్యాలు నిర్దేశించారు. ఎప్పుడో డిపిఎపి కార్యక్రమంలో అప్పట్లో 1995 కాలంలో వీటిని చేపట్టారు. అవన్నీ ఇప్పుడు అడ్రసు లేవు. మళ్లీ ఇంకుడు గుంటలు ముందుకు వచ్చాయి. ప్రతి ఇంటిలోనూ తవ్వాలని నిర్ణయించారు. పట్టణాల్లో సాధ్యం కాదు. ఎందుకంటే ఇళ్ల పరిస్థితి ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. అందుకే స్థలాలు ఉండే ఆఫీసులు, పాఠశాలల్లో వీటిని చేపడతారు. గ్రామాల్లోనైతే ఇళ్లకు వీటి అవసరం పెద్దగా ఉండదు. ఎందుకంటే గ్రామాల్లో పడ్డ నీళ్లు సమీపంలోని చెరువులకు చేరతాయి. నీటిమట్టం పడిపోయే పరిస్థితి లేదు. వర్షాలు లేక నీటిమట్టం పడిపోవడం తప్ప మరొకటి కాదని గుర్తించాలి. ఇక పడిన వర్షం సజావుగా చెరువులు కుంటలకు వెళ్లే మార్గాలు, కాలువలు అన్నీ కబ్జాకు గురయ్యాయి. అనధికారిక లేఅవుట్లు దీనికి కారణం. ముందుగా వీటిని తొలగిస్తే వర్షపునీరు చెరువులకు చేరుతుంది. ఇప్పుడు నీళ్లు ఎటూ పోయే మార్గం లేక ఊళ్లను ముంచుతున్నాయి. ప్రజలు అడిగే వాటిపై ప్రభుత్వం దృష్టి పెట్టదు. హఠాత్తుగా ఇంకుడు గుంటలను తెరపైకి తెచ్చారు.

వ్యసనాలు కుటుంబాల్లో చిచ్చు పెడుతున్నాయి. కంభంలో జరిగిన ఓ ఉదంతం ఇందుకు తార్కాణం. కన్నతల్లే కొడుకును హతమార్చింది. చెడు అలవాట్లతో పాటు మద్యానికి బానిసైన కొడుకును ఇద్దరు కుటుంబీకులు, మరో వ్యక్తి సాయంతో హత్య చేశారు. ఇతరుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు తల్లితోనూ అదే విధంగా వ్యవహరించడంతో కడతేర్చారు. ఇలాంటి పరిస్థితులు రావడంలో సమాజంలో పరిస్థితులే కాకుండా పాలకుల చర్యలూ కారణాలుగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే ఈ రోజు అన్ని తరహా నేరాలకు మద్యమే ప్రధాన కారణం. ఆ మద్యాన్ని పోటీ పడి అందిస్తున్నారు. తాగినోడు ఏంచేస్తారో తెలియడం లేదు. అన్ని రకాల నేరాలు, ఘోరాల్లో మద్యం తాగినవాళ్లే ఉంటున్నారు. ప్రతి సంఘటనలో దర్యాప్తులో ఇదే తేలుతోంది. ఏ గొడవ జరిగినా దీన్నుంచే ఆరంభమవుతుంది. అందుకే వ్యసనాల్లో మద్యం ముందుంది. దీన్ని అరికడితే వ్యసనాలకు గురయ్యే వారి సంఖ్య తగ్గుతుంది. సమాజంలోనూ చెడు తగ్గుతుంది. కుటుంబాలు బాగుపడతాయి.

నరసాపురం మాజీ ఎంపీ, ఏపీ శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణంరాజును వేధింపులకు గురిచేసిన కేసులో విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే పలువురిని ఈ కేసులో విచారించారు. రిమాండ్ వేశాక మళ్లీ కస్టడికీ తీసుకొని ప్రత్యేక దర్యాప్తు అధికారిగా ఉన్న జిల్లా ఎస్పీ దామోదర్ విచారణ చేపట్టారు. ఇంకా ఈ కేసులో ఉన్న కీలక వ్యక్తులను విచారించాల్సి ఉంది. ఇప్పటివరకూ సిఐడి మాజీ అధికారి విజయ్‌పాల్, తులసీబాబు, గుంటూరు జిజిహెచ్ సూపరింటెండెంట్ ప్రభావతిని విచారించారు. ఇక మాజీ సిఎం జగన్, మాజీ సిఐడి చీఫ్ సునీల్‌కుమార్, ఇంటిలిజెన్స్ మాజీ చీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులు ఉన్నారు. వీరిని విచారిస్తారా? లేదా? అన్నదీ తేలాల్సి ఉంది. అధికారులను మాత్రం తప్పకుండా విచారించనున్నారు. మాజీ సిఎం జగన్ విషయమే ఆలోచించాల్సి ఉంది.